క్లుప్తంగా

దేవాలయ నిర్మాణానికి విరాళం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి దాతలు ఆర్థిక సాయం అందించారు. నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన మల్లెంపాటి వీరాస్వామి, కళావతి దంపతులు రూ.10 వేలను బుధవారం ఆలయ కమిటీ వారికి అందజేశారు.

చర్చి నిర్మాణానికి రూ.60 వేలు..

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక, రెగులచలక గ్రామాల పరిధిలో నూతనంగా నిర్మించనున్న పునీత జోజప్ప(చర్చి) దేవాలయ నిర్మాణం కోసం బుధవారం కాంపాటి నర్సయ్య, శాంతమ్మ, మన్మధరావుల జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.60 వేలు విరాళంగా అందించినట్లు ఆలయ నిర్మాణదారులు నాగేశ్వరరావు తెలిపారు. విరాళం అందించిన వారిలో కాంపటి వెంకట్‌బాబు, కాంపటి గాంధీ, కాంపటి సూర్యం, కాంపటి రాంబాబు, కాంపటి నాగేశ్వరావు, కాంపటి పిచ్చయ్య ఉన్నారు.

డీసీసీబీ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు



శ్రీనివాసరెడ్డి, విజయ్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు మువ్వా విజయ్‌బాబు జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనతో కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన పొంగులేటి

నేలకొండపల్లి: మండలంలో మండ్రాజుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెల్లూరి భద్రయ్య కుమారుడు వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం కమిటీ కో-చైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హాజరై వరుడుని ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు కోడాలి గోవిందరావు, చింతనిప్పు సైదులు, చిదుముల జాన్‌రెడ్డి, వాకా శ్రీనాథ్, గరిడేపల్లి రామారావు, పాల్గొన్నారు.

సన్మానం..

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం హరి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకున్న సందర్భంగా నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ఆధ్వర్యాన ఘనంగా సన్మానించారు. పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయం మాజీ సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పగిడికత్తుల వెంకటేష్, సామాల కోటేశ్వరరావు, నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'అనితరుడు' పుస్తక పరిచయ సభ

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మంకు చెందిన ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు సాహిత్యంపై వెలువడిన 'అనితరుడు'పుస్తక పరిచయ సభను గురువారం సాయంత్రం స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో సాహిత్య సంఘాల ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్లు సమన్వయ కర్త, కవి, రచయిత అట్లూరి వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, రచయితలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడే ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ఠాపన

రఘునాథపాలెం: మండలంలోని మల్లేపల్లిలో ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలను పురస్కరించుకొని బుధవారం అమ్మవారి విగ్రహం, బొడ్రాయిలకు భక్తులు జలాభిషేకం చేసి గ్రామంలో ఊరేగింపు జరిపారు. గురువారం (నేడు) ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ముత్యాలమ్మ, బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠా మహోత్సవం ఉంటుందని సర్పంచ్ బండి వెంకన్న తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఖుషి
వినోద	జవాన్(హిందీ), జైలర్
సాయిరాం	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
ఆదిత్య	ఓఎంజీ-2 (హిందీ)
శ్రీనివాస	జవాన్

- ఖమ్మంగాంధీచౌక్

కౌన్సిల్‌లో కాంగ్రెస్ రగడ

22 అంశాల అజెండాపై కౌన్సిల్ ఆమోదం

- ఆర్‌సీసీ వాల్, షాదీఖానాలకు నిధులు మంజూరుపై కౌన్సిల్ సభ్యుల హర్షం
- తమ సమస్యలు వినడం లేదంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ల ఆందోళన
- కేఎంసీ కార్యాలయం ఎదుట బైఠాయింపు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదన్‌రావు



మాట్లాడుతున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో 22 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. బుధవారం మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్ఓ జి.శ్రీనివాసరావు అజెండా అంశాలను చదివి సభ్యులకు వినిపించగా.. వివిధ అంశాలను కార్పొరేటర్లు చర్చించారు. ఖమ్మం కార్పొరేషన్‌లో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను ఆర్‌సీసీ వాల్ నిర్మాణంతో కట్టడి చేసేందుకు రూ.690 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లకు ధన్యవాదాలు తెలుపుతూ కార్పొరేటర్ కమర్తపు మురళి తీర్మానం ప్రవేశపెట్టగా.. సభ్యులంతా ఆమోదించారు. ఇక నగరంలో మరో షాదీఖానా నిర్మాణానికి రూ.70 కోట్ల విలువైన స్థలం కేటాయింపుతో పాటు తాజాగా నిర్మాణ పనులకు రూ.4 కోట్లు నిధులు విడుదల చేయడాన్ని కార్పొరేటర్ షేక్ మక్బూల్ తీర్మానం ప్రవేశపెట్టగా.. కార్పొరేటర్లు ఆమోదించారు. ఇక డివిజన్‌లలో పారిశుద్ధ్య కార్మికులు వినియోగించే సామగ్రి భద్రపరిచేందుకు ప్రతీ డివిజన్‌లో ఒక గదిని నిర్మించాలని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ కోరగా.. పరిశీలిస్తామని మేయర్ నీరజ బదులిచ్చారు. కార్పొరేటర్ బీజీ క్లైమెంట్ మాట్లాడుతూ.. కార్పొరేటర్ల గౌరవ వేతనం పెంచాలని కోరారు.

రాష్ట్రంలోనే ఆదర్శంగా కేఎంసీ..

అభివృద్ధి పథంలో పయనిస్తున్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని మేయర్ నీరజ అన్నారు. గతంతో పోలిస్తే నగరం చాలా అభివృద్ధి జరిగిందని, పెండింగ్‌లో ఉన్న పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే ఖమ్మం నగరం మహానగరాలకు దీటుగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణాలాల్, డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, మేనేజర్ విజయానంద్, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మలేరియా తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్పొరేటర్ల నిరసన..



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు

తాము చెప్పే సమస్యలను మేయర్ వినడం లేదని, తమ డివిజన్లలో సమస్యలు పరిష్కరించడం లేదంటూ కాంగ్రెస్ కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. కౌన్సిల్ సమావేశాన్ని బైకాట్ చేసి కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. కేఎంసీలో ఇంటి దొంగలు ఉన్నారని, అక్రమంగా ఇంటి నంబర్లు ఇస్తున్నా అధికారులు, మేయర్ పట్టించుకోవడం లేదన్నారు. ఏ సమస్య చెప్పినా తమకు తెలుసులే కూర్చోండని మేయర్ అంటున్నారని కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ఆరోపించారు. మేయర్ రాజీనామా చేయాలని, కేఎంసీలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'గృహలక్ష్మి'లో రాజకీయ జోక్యం ఉండొద్దు..



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నేలకొండపల్లి: గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం ఉండకుండా చూడాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సీ.వై.పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఈమేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్‌కు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డులు ఇవ్వకుండా.. గృహలక్ష్మి పథకానికి రేషన్ కార్డులు ఉండాలనే నిబంధన సరికాదని అన్నారు. అర్హులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పగిడికత్తుల రామదాసు, బండెల వెంకయ్య, చిర్రా భిక్షం, రాయబారపు మధు, పి.వెంకటేష్, దాసరి వంశీ, బీ.శశి తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ కండువా కప్పుకున్నోళ్లకే పథకాలు'



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

కామేపల్లి(కారేపల్లి): బీఆర్ఎస్ కండువా కప్పుకున్నోళ్లకే.. సంక్షేమ పథకాలంటూ మభ్యపెట్టి పార్టీలో చేర్చుకోవటం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన దళితులకు దళితబంధు ఇవ్వకుండా, ఎలాంటి అర్హతలు లేని వారి వద్ద నుంచి కమీషన్లు తీసుకుంటూ పథకాన్ని అబాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జలపూడి రాంబాబు, సిరిపురం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ అడ్తీ లైసెన్సులు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో అర్హులందరికీ అడ్తీ లైసెన్సులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన బుధవారం ఆ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశంకు వినతిపత్రం అందించారు. అడ్తీ లైసెన్సుల కోసం 500 మంది వరకు దరఖాస్తులు చేసుకోగా, 150 మందికి మాత్రమే లైసెన్సులు మంజూరయ్యాయనిఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అర్హులందరికీ లైసెన్సులు ఇవ్వలేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు కొప్పెర ఉపేందర్, కేవీ చారి, పాయల నాగేశ్వరరావు, సన్నీ, అనిల్, రమేష్, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అప్పుల ఊబిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



మాట్లాడుతున్న శ్రీకాంత్

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అప్పుల ఊబిలో దించాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు యర్ర శ్రీకాంత్ అన్నారు. పాలకులు అవలంబిస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విఫలం చెందాయని తెలిపారు. ప్రజలను చైతన్యం చేయడానికి ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు సీపీఎం ప్రచారంలో భాగంగా బుధవారం ఖమ్మం సిటీ బస్టాండ్‌లో జబ్బార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయలేదని, అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని, కేంద్రంలో ప్రతీ వస్తువుపై జీఎస్టీ వేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై.విక్రం, నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సత్యనారాయణ, మీరా, సుదర్శన్, అవాజ్‌గౌస్, ఎస్‌కె.బేగం, అజిత, శ్రీను, భద్రం, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు టోకెన్లు..



టోకెన్లు అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్లు

ఖమ్మంమయూరిసెంటర్: మున్నేరు వరద బాధితులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో ఐటీసీ సంస్థ పంపిణీ చేస్తున్న గృహ ఉపకరణ వస్తువులను అందించేందుకు అవసరమైన టోకెన్లను 16వ డివిజన్‌లో బాధితులకు స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు బుధవారం అందజేశారు. అధికారులు జారీ చేసిన ఈ టోకెన్లను కార్పొరేటర్ బాధితుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లి అందజేశారు. టోకెన్లను అధికారులకు అందజేసి సామన్లను పొందాలని సూచించారు.

ఆకట్టుకున్న 'సంఘం శరణం గచ్ఛామి' ప్రదర్శన

ఖమ్మంగాంధీచౌక్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యాన బుధవారం రాత్రి నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారు ప్రదర్శించిన 'సంఘం శరణం గచ్ఛామి'కళారూపం ప్రేక్షకులను ఆకట్టుకుంది. నవ భారత నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం, ఆశయం, లక్ష్యాలపై ప్రజాకవి దేవేంద్ర రూపొందించిన అపురూప కళారూపాన్ని ప్రదర్శించారు.

ధ్వజస్తంభం ఏర్పాటుకు శ్రీకారం

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని పాండవులు, పెద్దమ్మ తల్లి దేవాలయాల వద్ద నూతనంగా ధ్వజస్తంభం ఏర్పాటు చేసేందుకు సంఘం శ్రీకారం చుట్టినట్లు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సంఘం అధ్యక్షుడు కాశిబోయిన మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు రేపాకుల సూరయ్య తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని ముందుకు రావడంతో సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ముదిరాజ్ యూత్ జిల్లా అధ్యక్షుడు కై లాసపు వెంకటేష్, మామిడి వీరభద్రం, శ్రీను, వెంకన్న,వెంకటేశ్వర్లు, సూరయ్య, అయోధ్య, జానయ్య, లింగం శ్రీను, ఉపేందర్, శీలం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పాలేరు టికెట్ 'రాయల'కు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న అంజని

నేలకొండపల్లి: పాలేరు కాంగ్రెస్ టికెట్‌ను టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావుకు ఇవ్వాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలిస్తూ.. డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, రాజారెడ్డి, పగిడిమర్రి అజయ్, శ్రీనివాస్, మార్తి కోటి, నరేష్, ప్రశాంత్, వీరబాబు, వెంకటేష్, అనంతు నాగేంద్రబాబు, రంజిత్, సుధీర్, పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఆర్థిక సాయం అందించాలి



యూనియన్‌లో చేరిన ఆటో డ్రైవర్లు

ఖమ్మం మామిళ్లగూడెం: ఆటో కార్మికులకు ఏపీలో అందించిన విధంగా తెలంగాణలోనూ రూ.10వేలు ఆర్థిక సాయం అందించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రం, కార్యదర్శి ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆటో యూనియన్‌లోకి బీసీ కాలనీ, కరుణగిరి, రమణగుట్ట ప్రాంతాలకు చెందిన డ్రైవర్లు 100 మంది చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా రవాణా వాహనాలకు డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండగుల ఉపేందర్, హనుమంతరావు, సంగయ్య, డ్రైవర్లు పాల్గొన్నారు.

ధన్యజీవి రాఘవయ్య..

ఖమ్మం రూరల్/రఘునాథపాలెం: తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలిచిన ధన్యజీవి చెరుకూరి రాఘవయ్య అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని కామంచికల్‌లో నిర్వహించిన రాఘవయ్య మూడో వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీలో అనేక పదవులు అనుభవించి ప్రతికూల పరిస్థితులు ఎదురవ్వగానే అధికార పార్టీలో చేరి అవకాశాల కోసం అర్రులు చూస్తున్న ఈ రోజుల్లోఎన్నో కష్టాలు, నష్టాలు ఎదుర్కొని తన జీవితాంతం మార్కిస్టుగా జీవించిన వ్యక్తి రాఘవయ్య అన్నారు. కామంచికల్లు ప్రాంతంలో పార్టీ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు.అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, సంగయ్య, పి.నాగేశ్వరరావు, వీరయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, హనుమంతు, శేషగిరి, గుండు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాటికాపరులకు సన్మానం



కాటికాపరులను సన్మానిస్తున్న సీఐ సత్యనారాయణ

ఖమ్మం మామిళ్లగూడెం: కాటికాపరి జాంబవంతుడు, సొసైటీ ఆధ్వర్యాన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాబుతో పాటు కాటికాపరులను త్రీటౌన్ సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై డి.రామునాయక్‌లు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఖమ్మం కాటికాపరులు ప్రకాశ్‌నగర్, కాల్వొడ్డు, మహాప్రస్థానం, వైకుంఠధామాల్లో శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, అనాథలకు పండ్లు అందించడం, మరణ నివేదిక పత్రాలు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.సైదులు, పడిశాల వీరస్వామి, చుక్కయ్య, కె.కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నేతల దరఖాస్తులు



దరఖాస్తు చేస్తున్న గుత్తా వెంకటేశ్వర్లు

ఖమ్మం మామిళ్లగూడెం/రఘునాథపాలెం: ఖమ్మం, పాలేరు అసెంబ్లీ స్థానాలకు బీజేపీ నుంచి పోటీ చేయడానికి ఖమ్మంకు చెందిన బీజేపీ నేతలు జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్, బండారు శ్రీనివాసరావు, కొంకిమళ్ల మృత్యుంజయరావు, భైరవభట్ల శ్రీనివాస్ శర్మ, జిలుగుల రాఘవ శర్మ, రఘునాథపాలెం మండలం చిమ్మపుడి ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు తదితరులు బుధవారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ స్థానాలకు రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని ఆదేశాల మేరకు పోటీ చేసేందుకు సిద్ధ పడ్డారు.

శ్రీకృష్ణాష్టమి సంబరాలు..

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు కృష్ణాష్టమి ప్రాధాన్యతను తెలియచేయగా.. విద్యార్థులు కృష్ణులు, గోపికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పోటీ పడి ఉట్టికొట్టే వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో.. చిన్నారులతో కరస్పాండెంట్ రవిమారుత్





ఖమ్మంఅర్బన్: బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో..



నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో..



సర్వజ్ఞ పాఠశాలలో వివిధ వేషధారణాలతో ఉన్న విద్యార్థులతో డైరెక్టర్ ఆర్‌వీ నాగేంద్రకుమార్



రెజొనెన్స్ శ్రీనగర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి



విన్‌ఫీల్డ్ పాఠశాలలో వివిధ వేషధారణలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు













గోపిక, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు